https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదారబాద్
ఆదివారం
08, మార్చి,32026
సంపుటి : 10
సంచిక : 131
పేజీలు : 8.00
వెల : 5.00

# గణపతి లొంగిపోయి

# జనజీవన స్రవంతిలో కలవాలి

- పూర్తిగా ఉచిత వైద్య చికిత్స అందిస్తాం
- మిగిలిన మావోయిస్టులంతా జనంలోకి రావాలి
- లొంగిపోయిన వారికి ఇల్లు, ఆరోగ్య భద్రత కార్డు
- ఆత్మగౌరవంతో బతికే వాతావరణం కల్పిస్తాం
- కేసుల ఎత్తివేతపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తాం
- తెలంగాణ పునర్నిర్మాణంలో భాగం కండి
- రాజకీయాల్లోకి వస్తే సంతోషం: రేవంత్‌రెడ్డి
- సీఎం ముందు 130 మంది నక్సల్స్ లొంగుబాటు




హైదరాబాద్, తరంగాలు

అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. లొంగిపోతే ఆయనకు అవసరమైన అన్ని రకాల వైద్య చికిత్సలనూ ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. నక్సలైట్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో ఉందని చెప్పారు. వారిపై కేసుల తీవ్రతను పరిశీలించి వేటిని ఎత్తేయవచ్చో నిర్ణయించడానికి ఉన్నత స్థాయి కమిటీని వేస్తున్నట్లు ప్రకటించారు. మావోయిస్టు పార్టీకి చెందిన 130 మంది మావోయిస్టులు శనివారం ముఖ్యమంత్రి సమక్షంలో లొంగిపోయారు. అత్యంత అధునాతనమైన 124 ఆయుధాలు, వేలకొద్దీ తూటాలను పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇంత భారీ ఎత్తున ఆయుధాలతో మావోయిస్టులు లొంగిపోయిన ఘటన దేశంలోనే తొలిసారని అన్నారు. అటు పోలీసులు కానీ, ఇటు మావోయిస్టులు కానీ ప్రాణం కోల్పోవడం తమ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే మావోయిస్టు అగ్రనేత సహా తెలంగాణకు సంబంధించిన మిగిలిన ఏడుగురు మావోయిస్టు నాయకులు లొంగిపోవాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇవ్వడంతోనే మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, రాజిరెడ్డి, దామోదర్, గంగన్న తదితరులు లొంగిపోయారని చెప్పారు. జనజీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని, వారి కోసం నిమ్స్ లాంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతో పాటు ఇతర ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స పొందేలా ఆరోగ్య భద్రత కార్డులను ఇస్తామని చెప్పారు.

# మహిళల రక్షణ.. సామాజిక బాధ్యత

- మగవారే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి
- అమ్మాయిలపై నిందలు వేయడాన్ని మానుకోవాలి
- 'స్టాండ్ విత్ హర్' ప్రారంభంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ తరంగాలు

మహిళలు ధైర్యంగా తమ పనులు చేసుకునేందుకు రక్షణగా చట్టాలు చేస్తేనో, పోలీసులు పహారా కాస్తేనో సరిపోదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళల రక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. మహిళల రక్షణ కోసం మగవారే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని సూచించారు. సహాయంగా నిలివారికే గౌరవం, మర్యాద ఉంటాయన్నారు. శనివారం తెలంగాణ పోలీస్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ జేఎన్‌టీయూ క్యాంపస్ ఆడిటోరియంలో నిర్వహించిన 'స్టాండ్ విత్ హర్' క్యాంపెయిన్‌ను సీఎం ప్రారంభించారు.

## ట్రంప్ తదితరుల హత్యకు ప్లాన్

ఇరాన్ ప్రోద్బలంతో రంగంలోకి ఆసిఫ్ మర్చంట్

పాకిస్థానీని దోషిగా తేల్చిన స్థానిక కోర్టు

2లో



## విడాకులు వచ్చేవరకు విజయ్ ఇంట్లోనే ఉంటాను

అలా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వండి కోర్టును కోరిన విజయ్ భార్య సంగీత తన వ్యక్తిగత జీవిత చికాకులపై స్పందించిన విజయం



చెన్నై,తరంగాలు

తమిళ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నుంచి విడాకులు కోరుతూ పిటిషన్ వేసిన ఆయన భార్య సంగీత తాజాగా మరో పిటిషన్ వేశారు. నివాస హక్కులు కోరుతూ ఈ పిటిషన్ వేశారు. వివాహం తర్వాత తాము కలిసి నీలాంగరైలో నివసించిన వైవాహిక గృహంలో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వాలని కోరుతూ చెంగల్పట్టులోని జిల్లా కోర్టును ఆమె ఆశ్రయించారు. దీనిపై తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. విజయ్ నుంచి విడాకులు కోరడంతో ఇంట్లో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వడంలేదని కోర్టుకు సంగీత తెలిపారు.

## వ్యవసాయ యాంత్రీకరణకు

# సబ్సిడీ నిధులు

### అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల

- నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ
- విధివిధానాలు తయారుచేయాలి
- ఏప్రిల్ నెలాఖరు వరకు పచ్చిరొట్ట విత్తనాలను సిద్ధం చేయాలి
- రెడ్కో సహకారంతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు
- ఖరీఫ్ సీజన్ కోసం ముందుగానే ఎరువులు



హైదరాబాద్,మార్చి7తరంగాలు

:వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించి, అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్దతి ఉంది అలా కాక, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్దంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## అన్నిరంగాల్లో ఎఐ విప్లవం

ఎఐని అంది పుచ్చుకోవడంలోనూ ముందంజలో మహిళ

2లో



## ఈ సీజన్‌లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు

వాడగాలులు వీచే అవకాశం

అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరిక



2లో

సంపాదకీయం

# మహిళలకు వందనాలు !

భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్త్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మీ, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పుకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పుడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవారుల జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్లు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్య వాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సొవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధరంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే ..ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరివించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు. 1909 ఫిబ్రవరి 28న జాం న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది.

ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హోమిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటినుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పుడే మన సంస్కృతిని ముందుకు తీసుకుని పోగలం. అంతేగాకుదు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.

# ట్రంప్ తదితరుల హత్యకు ప్లాన్

న్యూయార్క్,మార్చి7 డోనాల్ట్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసిన కేసులో పాకిస్థానీ వ్యక్తిని అమెరికా న్యాయశాఖ శుక్రవారం దోషిగా తేల్చింది. ఇరాన్ ఆదేశాల ప్రకారం అతను అమెరికా రాజకీయ వేత్తలను హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు అమెరికా న్యాయశాఖ ఆరోపించింది. నిందిత వ్యక్తిని ఆసిఫ్ మెర్చంట్‌గా గుర్తించారు. 2020లో ఇరాన్ మిలిటరీ నేత ఖాసిమ్ సొలేమని హత్యకు ట్రంప్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో పాటు కొందరు అమెరికా నేతలను హత్య చేయాలని ఆసిఫ్ మెర్చంట్ ప్లాన్ చేశారు. దీని కోసం అమెరికాలో కొందర్ని రిక్రూట్ చేసేందుకు అతను ప్లాన్ చేశాడు. ఆసిఫ్ టార్గెట్‌లో ట్రంప్‌తో పాటు జో బైడెన్, నిక్కీ హేలీ కూడా ఉన్నారు. ఇరాన్ అధికారుల ఆదేశాల ప్రకారం అమెరికా నేతల హత్య కోసం ఆసిఫ్ రిక్రూట్మెంట్‌కు పాల్పడ్డాడని, దీన్ని ఉగ్రవాద చర్యగా భావిస్తున్నామని అమెరికా న్యాయశాఖ పేర్కొన్నది. న్యూయార్క్ సిటీ కోర్టు ఈ కేసుపై గత వారం వాదనలు జరుగుతున్నాయి. అయితే ఇరాన్‌లోని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్‌తో కలిసి హత్యలకు ప్లాన్ చేసినట్లు ఆసిఫ్ మర్చెంట్ అంగీకరించాడు. అయితే టెహ్రాన్‌లో ఉన్న తన ఫ్యామిలీని కాపాడుకోవాలన్న భయంతో ఆ పనిచేసినట్లు చెప్పాడు. ఇరాన్ టాప్ కమాండర్ ఖాసీం సులేమాని హత్యకు ప్రతీకారంగా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో సహా ఇతర రాజకీయ నేతల హత్యకు కుట్రలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటోన్న పాకిస్థాన్ వ్యాపారి ఆసిఫ్ మర్చంట్ ను యూఎస్‌లోని బ్రూక్లిన్ న్యాయస్థానం దోషిగా తేల్చింది. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. ఇరాన్‌తో సంబంధాలున్న అతడికి ఈ కుట్ర కేసులో జీవిత ఖైదు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ వద్ద ఆసిఫ్ మర్చంట్ శిక్షణ పొందినట్లు రుజువైందని అమెరికా న్యాయస్థానం పేర్కొంది. ప్రముఖ రాజకీయ నాయకుల హత్య కోసం ఐఆర్‌జీసీ తనను 2024లో అమెరికాకు పంపించిందని అతడు విచారణలో అంగీకరించాడు. అయితే, తుది లక్ష్యం ఎవరనేది తనకు వెల్లడించలేదని తెలిపాడు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, మాజీ అధ్యక్షుడు జో బైడెన్ , 2024 అధ్యక్ష రేసులో ఉన్న నిక్కీ హేలితో సహా పలువురు కీలక రాజకీయ నేతలు తమ టార్గెట్‌లో ఉన్నట్లు పేర్కొన్నాడు. అయితే, ఈ ఆరోపణలను ఇరాన్ గతంలోనే ఖండించింది. ఈ హత్య కుట్రతో తమకు సంబంధం లేదని తెలిపింది. పాకిస్థాన్‌లోని పలు బ్యాంకుల్లో కొన్నేళ్ల పాటు పనిచేసిన ఆసిఫ్.. ఆ తర్వాత వస్త్ర వ్యాపారంలోకి అడుగుపెట్టాడు.



అతడికి పాక్‌లో వివాహం కాగా.. ఇరాన్‌కు చెందిన మహిళనూ పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది. 2024 ఏప్రిల్‌లో అమెరికాకు వచ్చిన ఆసిఫ్.. కిరాయి హంతకుల ఏర్పాటు కోసం ఓ వ్యక్తితో తన ప్రణాళిక గురించి చర్చించాడు.

అయితే, ఆ వ్యక్తి అండర్‌కవర్‌లో ఉన్న అధికారిగా సమాచారం. అధ్యక్ష ఎన్నికల సమయంలో పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. దీనికి ఒకరోజు ముందు అండర్‌కవర్ అధికారి సమాచారం మేరకు.. ఆసిఫ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పాక్‌కు పారిపోయేందుకు విమానం ఎక్కడానికి సిద్ధమవుతుండగా అతడిని పట్టుకున్నారు.

# అన్నిరంగాల్లో ఏఐ విప్లవం

న్యూఢిల్లీ,మార్చి7 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు ప్రపంచాన్ని,పని వాతావరణాన్ని సమూలంగా మారుస్తున్నది. అన్నిరంగాల్లో తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుత తరుణంలో... భారతదేశం లోని మహిళా ఉద్యోగులు ఏఐని స్వీకరించడంలో పురుషులతో సమానంగానే కాకుండా, వారి కంటే ముందున్నారని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్‌వర్క్ అయిన 'లింక్డ్ఇన్' తాజా పరిశోధనలో వెల్లడైంది. తమ వ్యాపారాలను మరింత విస్తరిం చడానికి వీరు 'ఏఐ ఆధారిత ఆటోమేషన్', స్మార్ట్ వర్క్‌ఫ్లోలు మరియు డేటా ఆధారిత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇస్తూ.. తమ సంస్థల్లో 'డిజిటల్ పరివర్తన'కు నాంది పలుకుతున్నారు. దీనిపై లింక్డ్ఇన్ కెరీర్ ఎక్స్‌పర్ట్, ఇండియా సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నిరాజితా బెనర్జీ మాట్లాడుతూ.. 'భారతదే శంలోని మహిళా ఉద్యోగులు ఏఐ సాధనాలను ఉపయోగించడంలో బలమైన విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ.. లేబర్ మార్కెట్ వాస్తవ పరిస్థితులు మాత్రం కాస్త నిరాశజనకంగానే ఉన్నాయి. లింక్డ్ఇన్ డేటా ప్రకారం, భారతదేశంలో మహిళా కార్మికుల భాగస్వామ్యం ఇప్పటికీ 28.1శాతంతో చాలా తక్కువగా ఉంది. ఈ అంతరాన్ని తగ్గించడానికి కేవలం సాంకేతికత ఒక్కటే సరిపోదు. అయితే ఇక్కడో ప్రోత్సాహకరమైన విషయం ఏమిటంటే... ఇప్పటికే విధుల్లో ఉన్న అనేక మంది మహిళలు ఏఐ పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. మరింత ఉత్పాదకతను సాధించే సాధనంగా వారు ఏఐని చూస్తున్నారు. భవిష్యత్తులో ఉద్యోగాలకు అవసరమైన ఏఐ నైపుణ్యాలను వారు వేగంగా అందిపుచ్చుకుం టున్నారు. పనిలో తమ ప్రభావాన్ని మరింత స్పష్టంగా చూపించడానికి, నాయకత్వ పాత్రల్లో ఎదగడానికి మహిళలకు ఏఐ ఒక బలమైన సాధనంగా ఉపయోగపడుతుంది,' అని అన్నారు. లింక్డ్ఇన్ డేటా ప్రకారం, భారతదేశంలోని మహిళా నిపుణుల్లో 90 శాతం మంది... కార్యాలయాల్లో ఏఐ సాధనాలను ఉపయోగించడం పట్ల తాము పూర్తి విశ్వాసంతో ఉన్నామని చెప్పారు. ఇది పురుషుల కంటే ఎక్కువ. అంతేకాకుండా, ఏఐ సామర్థ్యాలను పెంపొందిం చుకోవడంలో కూడా మహిళలు మరింత చురుకుగా ఉన్నారు. తమ ఉద్యోగ అవకాశాలను మెరుగుప రచుకోవడానికి 35 శాతం మంది మహిళలు చురుకుగా ఏఐ నైపుణ్యాలను నేర్చుకుంటుండగా, పురుషుల్లో ఈ సంఖ్య 29 శాతంగా మాత్రమే ఉంది. ఈ సానుకూల ధోరణి కేవలం కార్యాలయాలకే పరిమితం కాలేదు. వ్యాపారవేత్తల విభాగంలో కూడా.. వేగంగా మారుతున్న పరిస్థితులను ఎదుర్కొంటున్న మహిళా నిపుణులకు, ఏఐని స్వీకరించడం వారు కోరుకునే కెరీర్ వైపు పయనించడానికి ఇది ఒక తోడ్పాటుగా గుర్తించాలి.

## మా దాడులు ఉద్దేశ్యపూర్వకం కాదు

### గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడి క్షమాపణలు

టెహ్రాన్,మార్చి7 గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. ఇరుగుపొరుగు దేశాలపై క్షిపణలు, డ్రోన్ దాడులు చేసే ఉద్దేశం తమకు లేదని చెప్పారు. అయితే ఆయా దేశాలు తమ భూభాగాల నుంచి ఇరాన్‌పై దాడిని ప్రారంభించకుంటే తాము కూడా దాడి చేయమని అన్నారు. ఇరాన్ తాత్కాలిక నాయకత్వ మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు లక్ష్యంగా ఇరాన్ దాడులు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆ దేశం తాజా ప్రకటనతో ఉద్రిక్తతలు సడలే అవకాశం ఉంది. ఘర్షణల కారణంగా పొరుగుదేశాల్లో అనిశ్చితి తలెత్తడంపైనా పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పారు. గల్ఫ్ ప్రాంతంలో సంక్షోభం మరింత విస్తరించాలని ఇరాన్ కోరుకోవడం లేదని అన్నారు. 'ఇరాన్ జరిపిన దాడులకు పొరుగు దేశాలకు వ్యక్తిగతంగా, ఇరాన్ తరఫున క్షమాపణలు తెలియజేసుకుంటున్నాను' అని ఆయన పేర్కొన్నట్టు ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తెలిపింది.

పొరుగుదేశాలపై దాడులు చేయమని ఇరాన్ అధ్యక్షుడు ఓవైపు చెబుతూనే మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలవంచే ప్రసక్తే లేదని చెప్పారు. ఇరాన్ ప్రజలు ఎన్నడూ లొంగిపోరని, ఇరాన్‌ను లొంగదీసు కోవచ్చని అనుకునే వాళ్లు ఎప్పటికీ సక్సెస్ కారని, తమ దేశాన్ని తాము కాపాడుకుంటామని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కాగా, పొరుగుదేశాలపై దాడి చేయమని ఇరాన్ అధ్యక్షుడు ప్రకటించిన ప్పటికీ గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. దుబాయ్, అబుదాబి వంటి ప్రధాన నగరాల్లో పేలుళ్లు వినిపిస్తున్నాయి. క్షిపణులు, డ్రోన్‌లను ఎయిర్ డిఫెన్స్ సిస్టంలు అడ్డుకుంటున్న శబ్దాలు వినిపిస్తున్నాయి. విమానాశ్రయం సమీపంలో పెద్ద శబ్దం వినిపించడంతో దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆపరేషన్లను శనివారం నాడు నిలిపివేశారు. ఇది చిన్న ఘటనేనని, అయితే ప్రయాణికుల భద్రత రీత్యా విమాన సర్వీసులను రద్దు చేశామని అధికారులు తెలిపారు.

## ఈ సీజన్‌లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు



హైదరాబాద్,మార్చి7 రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతున్నది. ఈ సీజన్‌లోనే అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండు తున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకావం ఉందని వాతావరణ శృాఖ హెచ్చరించింది. తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పులు వీచే అవకాశమున్నదని హెచ్చరించింది.రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీలు పెరగనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ సూచించింది. తరుచుగా తగిన మోతాదులో నీరు తాగాలని సూచించారు.

మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు ప్రయాణాలను తగ్గించుకో వాలని కోరారు.ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి-కొత్త గూడెం, మంచిర్యాల, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలంటూ వాతావరణ కేంద్రం రెడ్‌అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రత 39 నుంచి 41 డిగ్రీలకు చేరిందని, రాబోయే నాలుగు రోజులు ఇవే గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని పేర్కొంది. హైదరాబాద్ నగరంలో కూడా గతంలో కంటే భిన్నంగా మార్చిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 37-38 డిగ్రీలుగా నమోదయ్యాయి. ఆదిలాబాద్ అర్బన్, ధర్మపురి, ఖమ్మం అర్బన్ ప్రాంతాల్లో 38.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరో 14 జిల్లాల్లో 38.5 డిగ్రీలపైనే రికార్డు అయ్యింది. మరోవైపు ఎండలు పెరుగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిదని అధికారులు హెచ్చరించారు.ఉత్తర భారతదేశం నుంచి వీస్తున్న పొడిగాలుల కారణంగానే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నా యని వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత ఎండలు పెరుగుతాయి. కానీ ఈసారి తొలి వారంలోనే వేడి తీవ్రత మొదలైంది. శనివారం ఆరు జిల్లాల్లో 40 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నదని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. జయశంకర్ -భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

THARANGALU DAILY NEWS
ఆదివారం,8 మార్చి 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

### ఒకేరోజు తండ్రీకొడుకుల పుట్టినరోజు: శివాలయంలో

# ప్రత్యేక పూజలు, బంగారు, వెండి కానుకల సమర్పణ

తొర్రూర్ మార్చి 7 తరంగాలు...

మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు పట్టణం లోఒకఅరుదైన,సంతోషకరమైన వేడుక జరిగింది. తండ్రి, కుమారుడి పుట్టినరోజు ఒకేరోజు కావడంతో ఆ కుటుం బం ఆధ్యాత్మిక మార్గంలో తమ పుట్టినరో జునుజరుపు కున్నారు.వివరాల్లోకి వెళ్తే..?తొర్రూరు పట్టణానికి చెందిన పెద్దోజు శ్రీనివాస చారి మరియు ఆయన కుమారుడు ప్రణయ్ కుమార్ ల పుట్టినరోజులు ఒకే రోజు కావడంతో, పట్టణంలోని కంటాయపాలెం రోడ్డులో గల పాటిమీది గుడి (శివాలయం)లో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శివాలయంలో స్వామివారికి భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి బంగారు నేత్రాలు మరియు వెండి స్వరంను ఆలయ పూజారి సమక్షంలో భక్తితో సమర్పించారు. తమ పుట్టినరోజున ఈ విధంగా దైవ సేవలో పాల్గొనడం పట్ల శ్రీనివాస చారి, ప్రణయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.?ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్న కుమా ప్రణయ్ కుమార్ తండ్రి





?పెద్దోజు శ్రీనివాస్ చారి,?తల్లి పెద్దోజు ఉమ, పెద్ద కుమారుడు భారత్ కుమార్, కోడలు తనుజ, ?బంధువులు ధనలక్ష్మి జ్యూవెలర్స్ (తొర్రూర్) ?పూ సాల నరేష్, చంద్రకళ, శ్రీరామోజు ఈశ్వరమ్మ?తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఒకే రోజు తండ్రీకొడుకుల పుట్టినరోజు రావడం, ఆ సందర్భాన్ని ఇలా దైవకార్యంతో జరుపుకోవడం స్థానికంగా అందరినీ ఆకట్టుకుంది.

# గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

**కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాజనాల శ్రీహరి**

వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 7,(తరంగాలు)

శనివారం రోజు కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పై పెంచిన ధరలపై రాజనాల శ్రీహరి మాట్లాడుతు 2014 లో 420 రూపాయలు ఇంటి సిలిండర్ అంటే డమాస్టిక్ ఇప్పుడు బిజెపి ప్రభుత్వం వచ్చినాక 920 రూపాయలు ఇప్పుడు మళ్లీ అదనంగా 60 రూపాయలు పెంచితే రూపాలలో పెంచుతున్నారు తగ్గిస్తే పైసల్లో తగ్గిస్తున్నారని రాజనాల శ్రీహరి అన్నారు.ఒకపక్క చిరు వ్యాపారులకు పేద ప్రజలకు వ్యాపార లేక అప్పులపై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ప్రజలు ఉన్నారు.ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ ధర పెంచడం ప్రజలు ఆగ్రహనికి గురి అయినారు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ రాజనాల శ్రీహరి తక్షణమే పెంచిన సిలిండర్ ధరపై ఉపసర్వించుకోవాలి అని అన్నారు లేని పక్షంలో బిజెపి పార్టీ కార్యాలను ముట్టడిస్తామని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు.




### కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి. 07, తరంగాలు:కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాల నిర్వహణ బాధ్యతలు స్వీకరించి మండల విద్యాధి కారిగా, ప్రధానోపాధ్యాయులుగా,ఉపాధ్యాయులుగా మరియు ఇతర బాధ్యతలను చేపట్టి ఒకరోజు పాటు పాఠశాల కార్యకలాపాలను నిర్వహించారు. డి ఈ ఓ గా బానోతు సూర్య తేజ, ఎం ఈ ఓ గా గట్ల మనీషా,ప్రధానో పాధ్యాయులుగా గుండెబోయిన సుస్మిత, ఉపాధ్యాయులుగా లకావత్ ఇందు, గుండెల బిందు, బట్టి దివ్య, భూక్య ధీరజ్, నిమ్మల శ్రీ వేణి, మహమ్మద్ రెహనా, మహమ్మద్ రియాజ్, లకావత్ చరణ్, అటెండర్ గా కోడి రాకేష్ విధులు నిర్వర్తించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తరగతులు బోధించడం, అసెంబ్లీ నిర్వహించడం మరియు పాఠశాల వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్నా హరినాధ్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులందరికీ చికెన్ కూరతో మధ్యాహ్న భోజనం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుండు సురేందర్, వీసం నర్సయ్య, వెలమాల భాస్కర్ భాస్కర్, , అప్పాల నాగరాజు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి మార్గదర్శనం చేశారు.

### వేం అన్నకు కేసముద్రం

# కాంగ్రెస్ శ్రేణుల శుభాకాంక్షల వెల్లువ

కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మార్చి. 07, తరంగాలు:రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు గా ఉన్న నాయకులు వేం నరేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాజ్యసభ సభ్యునిగా ఖరారు చేసిన సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో తన నివాసం వద్ద వేం నరేందర్ రెడ్డి కి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బానోత్ బద్రు, నూనావత్ లక్ష్మణ్ మాజీ ఎంపీటీసీ బాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామల నర్సయ్య,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్,భూక్య వెంకన్న,బాలు, ధరావత్ భాషా పాల్గొన్నారు.



### పదవ తరగతి పరీక్షల్లో

# వంద శాతం ఫలితాలు సాధించాలి,

**విద్య సంస్థల్లో పక్కాగా కామన్ డైట్ మెనూ పాటించాలి,**
**విద్యార్థినీ విద్యార్థులకు, సిబ్బందికి షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలి,**
**పిల్లల మానసిక, ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక తరగతులు (కౌన్సిలింగ్) నిర్వహించాలి,**
**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,**

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి. 0 7, తరంగాలు:శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. అనిల్ కుమార్,డిఇఓ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, డిసిఓ లతో కలిసి కలెక్టర్ విద్యాశాఖ పై సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అందుకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు,ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ అన్ని సంక్షేమ వసతి గృహాలలో హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రాత్రి సమయాలలో పక్కాగా సిబ్బంది విధులలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతో బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ సిద్ధం చేయాలని, వంట సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలని తగిన జాగ్రత్తలు వహిస్తూ సిద్ధం చేసే విధంగా చూడాలని ఆమె ఆదేశించారు,విద్యార్థినీ, విద్యార్థుల మానసిక ఆరోగ్య స్థితిగతులపై సంబంధిత వైద్యుల చేత కౌన్సెలింగ్ నిర్వహించి వైద్య పరీక్షలు చేయాలని సూచించారు, విద్యాసంస్థలలో కొన్నిచోట్ల ర్యాగింగ్ జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చినదని ఎట్టి పరిస్థితులలో అలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పిల్లలకు అవగాహన కల్పిస్తూ వార్డెన్లు, రాత్రి విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది తనిఖీలు



నిర్వహించాలని తెలిపారు, ప్రతి వసతి గృహంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలని, అట్టి ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు,ప్రతి మాసం విద్యాశాఖ, పీఎం పోషణ్ అభియాన్, మిడ్ డే మీల్స్, తదితర పథకాలపై షెడ్యూల్ ప్రకారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించాలని లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు,విద్యాసంస్థలలో అందించే భోజనం ను ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ నిర్వహించి ధ్రువీకరించాలన్నారు, ఈ సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, దేశీ రామ్ నాయక్, ఎంఈఓ లు, డిసిఓ లు, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలి



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి.07,తరంగాలు:శనివారం కేసముద్రం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీరా శ్రీనివాసరావు కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తో కలిసి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డీలరు రైతులకు యూరియా విధిగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే సరఫరా చేయాలని వారు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ మరియు పి ఓ ఎస్ బ్యాలెన్స్,గోదాం బాలన్స్ సమానంగా ఉండేటట్లు చూసుకోవాలని ఆదేశించారు.అనంతరం కేసముద్రం మండలంలోని తార్యతండ గ్రామ శివారులో వరి పంట క్షేత్రాలను గ్రామ రైతులతో కలిసి సందర్శించడం జరిగింది, ప్రస్తుతం వరిలో అగ్గి తెగులు, పాము పొడ తెగులు మోగి పురుగు మరియు జింక్ లోపాలను గమనించడం జరిగింది.అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ అనే మందు ఒక లీటర్ నీటికి 0.6 గ్రాములు కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా పొడ తెగులు నివారణకు ప్రొపికొనోజోల్ అనే మందు ఒక లీటర్ నీటికి 1 మిల్లీమీటర్, అదేవిధంగా మొగి పురుగు నివారణకు కాట్రాఫ్ హైడ్రోక్లోరైడ్ అనే పురుగుమందు లీటర్ నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలని, సూక్ష్మధాతు అయినా జింకు లోపాన్ని నివారించడానికి చీలేటెడ్ జింకు ఒక గ్రాము లేదా రెండు గ్రాములు ముడి జింకు కలిపి పిచికారి చేసి పైన తెలిపిన తెగుళ్లు మరియు పురుగులను నివారించవచ్చని వారు సూచించారు.అదేవిధంగా ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రీ, యాసంగి పంట నమోదు తప్పకుంట చేయించుకోవాలని వారు సూచించారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి బి.వెంకన్న, మరియు రైతులు మూడవత్ బుజ్జి శంకర్, రాజ్ కుమార్, రవీందర్, పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టండి

**----బేటీ పడావ్, బేటీ బచావో**
**మాటలకే పరిమితం చేస్తున్న ప్రభుత్వాలు**
**సిఐటీయు, ఐద్వా**

ఇల్లందు ప్రతినిధి మార్చి 7, ( తరంగాలు): స్థానిక ఏలూరి భవన్ లో సిఐటీయు, ఐద్వా,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆద్వర్యంలో. జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో సీఐటీయు, ఐద్వా నేతలు ఈసం వెంకటమ్మ, ఆలేటి సంధ్య,సుల్తానా, కే మరియా, జి ఉమాదేవి లు పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులు గా చూస్తున్నదనీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడం లో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని. మహిళల పట్ల చిత్తశుద్ధి కొరవడిందని శ్రామిక మహిళల శ్రమ దోపిడీ చేస్తున్న కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని వాపోయారు.మహిళను విలాస వస్తువుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ ల వల్ల శ్రామిక మహిళలకు రక్షణ కరువైందని,మహిళలు రాత్రి షిఫ్టుల్లో పనులు చేయవలసిన దుస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. స్కీమ్ వర్కర్లు ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి చేరవేస్తూ అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని పనిచేస్తున్నా వారికి కనీస వేతనాలు, ఇతర సదుపాయాలు కల్పించడం లేదని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరూ ఐక్యమై మహిళలు ఏడుకొంటున్న సమస్యలపై సంఘటితంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మునిగంటి లక్ష్మీ,రేణుక, పల్లి సుజాత, సంతోష,మమత, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలి

రాష్ట్ర దేవాదాయ,అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ



వరంగల్ ప్రతినిధి,07 మార్చి, తరంగాలు : మహిళలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలని రాష్ట్ర దేవాదాయ,అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అభిప్రాయ పడ్డారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) సందర్భం ను పురస్కరించుకొని వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి శివ నగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో జిల్లా మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి కార్యక్రమం లో భాగం గా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి పాల్గొని మైనారిటీ లబ్ధిదారులు 400 మందికి మంత్రి చేతుల మీదుగా కుట్టు మిషన్ లను రంజాన్ పర్వదినం సందర్భం గా బహుమతులను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని మహిళా అంటే సృష్టి అని, దేశ స్వాతంత్ర్య సంగ్రామం లో మహిళల పోరాట స్ఫూర్తి అనిర్వచనీయం అనిమహిళామణులు ఓర్పు,ఓపిక లాంటి వాటికి ప్రత్యామ్నాయంగా సూచించబడతారని,గతం తో పోల్చితే మహిళలు దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నారని జిల్లాలో మహిళ అధికారులే ముఖ్య భూమిక పోషిస్తూ జిల్లా కలెక్టర్, మేయర్ మున్సిపల్ కమిషనర్ మహిళలుగా ఈ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని,పుట్టబోయేది అమ్మాయి అని తెలుసుకొని ఆదిలోనే వారిని నియంత్రిస్తున్నారని ఇలాంటి ఘటన పై కఠినచర్యలు చేపట్టాలని,ప్రతి మగాడి విజయం వెనక ఒక స్త్రీ ఉంటుందని పురుషులతో సమానం గా మహిళలకు అవకాశాలు కలిస్తే మహిళ లు ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం అవడమే కాకుండా కుటుంబ వ్యవస్థ సామాజిక వ్యవస్థ పటిష్టంగా తయారవుతుందని, ఎక్కడ స్త్రీ పూజింప బడుతుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, కుట్టు మిషన్ల ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఇట్టి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.నగర మేయర్ గుండు మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం గివ్ టు గేవ్ అనే థీమ్ తో నిర్వహించడం జరుగుతుందని, మహిళా దినోత్సవ



సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లు మంత్రిగారి చేతుల మీదుగా పంపిణీ చేయడం హర్షణీయం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని మహిళలు అభివృద్ధి చెంది సామాజికంగా ముందుకు సాగితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గ్రహించి మహాలక్ష్మి పథకం, మహిళా క్యాంటీన్ల ఏర్పాటు, పెట్రోల్ బంకులు,ఇందిరమ్మ ఇళ్లు రూ.500 గ్యాస్ సిలెండర్ ల అందజేత, మహిళా సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు ఆర్ టి సి బస్సుల నిర్వహణ వంటి ఎన్నో అభివృద్ధి పథకాలను మహిళలకు అందిస్తున్నారని మేయర్ అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు క్షమా గుణానికి నిదర్శనం అని, మహిళలు స్వయం మహిళా సంఘాల ద్వారా పొదుపులు నిర్వహిస్తూ కుటుంబ ఆర్థిక భారాన్ని నిర్వహిస్తున్నారని, మహిళలు శారీరకం గా మానసికం గా ఆర్థికం గా బలం గా మారాలని మహిళలు నిర్వహించి చిన్న పొదుపులే సమయానుకూలం గా పెద్ద సమస్యలను తీర్చుటకు ఉపయోగపడి కుటుంబంలో ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయన్నారు.అనంతరం 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా స్థానిక 35 వ డివిజన్ శివ నగర్ రైల్వే ఫ్లాట్ ఫాం బయటి వైపున మంత్రి మేయర్ కలెక్టర్ అధికారులు చీపుర్లు చేతబట్టి శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి అక్కడ పేరుకు పోయి ఉన్న సిల్ట్ ను తొలగించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు పల్లం పద్మ ముష్కమల్ల అరుణ గుండు చందన పోశాల పద్మ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ జిల్లా మైనారిటీ అధికారి రమేష్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు

# దావత్-ఏ-ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వరంగల్ ప్రతినిధి, మార్చి 07,తరంగాలు : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ చోటే ఆధ్వర్యంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రత, త్యాగం, సహనం మరియు సేవా భావానికి ప్రతీక అని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనిషిలో నియంత్రణ, పరస్పర గౌరవం మరియు సోదరభావం పెరుగుతాయని తెలిపారు.సమాజంలో అన్ని మతాల వారు పరస్పర గౌరవంతో, ఐక్యతతో జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు.



దేశంలో మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా యువ మండల్ వికాస్ అభ్యాన్



పర్వతగిరి, తరంగాలు (మార్చి 7): మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభ్యన్ ముగింపు కార్యక్రమం పర్వతగిరి మోడల్ జూనియర్ కళాశాల నందు నిర్వహించగా ముఖ్య అతిథిలుగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మరియు ఫిజికల్ డైరెక్టర్ సురేష్ హాజరు కావడం జరిగిందనీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ధరావత్ రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ... ఈ యువ మండల్ వికాస్ అభ్యాన్ ద్వారా యువత మరియు యువజన సంఘాలు అభివృద్ధికి ఎంతో గాను పాటుపడతాయని, అలాగే వివిధ గ్రామాలలో ఉన్నటువంటి యువత యువజన సంఘాలుగా ఏర్పడి వారి వారి గ్రామాలను అభివృద్ధి చేసుకుంటూ.. వారు కూడా ఆర్థికంగా,రాజకీయంగా అభివృద్ధి చెందాలని,అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే బెనిఫిట్స్ ను కూడా అందిపుచ్చుకోవాలని వారు అనడం జరిగింది. అనంతరం వివిధ యువజన సంఘాలకు కేటాయించినటువంటి మైభారత్ స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువత మరియు యువజన సంఘాలు పాల్గొనడం జరిగింది.



# మంగమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



కల్వకుర్తి. మార్చి 7 తరంగాలు ప్రతినిధి:
కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ (93) మంగళవారం కన్నుమూశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలియజేసిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ స్వగృహంలో వెళ్లి మాతృమూర్తి మరణం పట్ల కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ గుర్కా మంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కన్నతల్లి మరణంతో శోకతప్తులైన జైపాల్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా పలకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ డైరెక్టర్ జోగు వీరయ్య కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు మంగళపల్లి నరసింహ కోట్యా హెచ్ఆర్ మహేష్ రాజశేఖర్ ప్రవీణ్ కుమార్ రాజేందర్ యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వాలీబాల్ జట్టుకు హెడ్ కోచ్ గా జడ్పిహెచ్ఎస్ ల్యాబర్తి వ్యాయామ ఉపాధ్యాయులు



వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 07,తరంగాలు :వర్ధన్నపేట మండలం ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న జలగం రఘువీర్ ఈనెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచ్చేరిలో జరిగే జాతీయస్థాయి సీనియర్ బీచ్ వాలీబాల్ పోటీలలో పాల్గొనే తెలంగాణ జట్టుకు ప్రధాన కోచ్ గా తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ ద్వారా నియమితులయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగం శైలజ తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరుగు బీచ్ వాలీబాల్ పోటీలకు తెలంగాణ ప్రధాన శిక్షకుడిగా నియమితులైన జలగం రఘువీరును జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జెల రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి హనుమంత్ రెడ్డి, ప్రధాన పాధ్యాయులు లింగం శైలజ, గ్రామ సర్పంచ్ మన్నూరు శారదా సోము, ఉప సర్పంచ్ సంకినేని గంగరాజు, వరంగల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు మన్యం వెంకటేశ్వర్లు, జిల్లా పాఠశాల క్రీడా కార్యదర్శిలు సారంగపాణి, నరేడ్ల శ్రీధర్, ఆప్ కమిటీ చైర్మన్ పబ్బోజు సునీత, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. రఘువీర్ గతంలో కూడా వివిధ రాష్ట్రాలలో జరిగిన. జాతీయ స్థాయి పోటీలలో. తెలంగాణ జట్టుకు శిక్షకుడిగా( ఉత్తరప్రదేశ్,ఢిల్లీ, మహారాష్ట్ర, రాజస్థాన్, ఒరిస్సా, కర్ణాటక, సికింద్రాబాద్, నెల్లూరు, హర్యానా) తెలంగాణ వాలీబాల్ జట్టు ఎంపిక కమిటీ సభ్యుడిగా పలుమార్లు వ్యవహరించారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ



వరంగల్ ప్రతినిధి, మార్చి 07,తరంగాలు : హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ పూర్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను అందజేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి కార్తీక్ మాట్లాడుతూ పెదపిల్లలకు విద్యా సదుపాయాల కల్పనకు తమ సంస్థ సహకారం అందిస్తుం దని తెలిపారు. ఈ పరీక్ష కిట్ లో పాటు కంపాస్ బాక్స్ మరియు పెన్నులు అందచేశారు. ప్రధానోపా ధ్యాయులు కాయిత శ్రీనివాస్ మాట్లాడుతూ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పది పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాల పేరు చాటి చెప్పాలని తెలియచేసారు. ఈ కార్యక్రమములో పాఠశాల అధికారి మనుజేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు రమణ రావు, అశోక్,కె కుమార స్వామి,రాజేశ్వర్ రావు,దేవయ్య,నర్సింగ రావు,వెంకన్న,రోహిణి దేవి,రజని ప్రియదర్శిని, కళ్యాణి, సునీత, మంజు సుప్రియ, జయంజలి, సుధా తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా

# నిలుస్తున్నఉప్పల చారిటబుల్ ట్రస్టు



కల్వకుర్తి మార్చి 7 తరంగాలు ప్రతినిధి
తలకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామానికి చెందిన శీలం బాలయ్య రాత్రి నిద్రలోనే ఆకస్మిక అకాల మరణం చెందారు.ఇట్టి విషయం గ్రామ సర్పంచ్ గూళ్ళ సుధాకర్ ద్వారా తెలుసుకున్న,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆకుటుంబానికి మాధవులు కి 3,000 రూపాయలు గ్రామ సర్పంచ్ గుళ్లా సుధాకర్ ఇట్టి ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్ మరియు బయ్య శ్రీను,శీలం శ్రీను, కోనేటి లక్ష్మయ్య, గుళ్ళా శేఖర్. మదిగట్ల శ్రీనివాసులు, భయ్యా సత్యనారాయణ, శీలం ఎర్ర అంజయ్య, కొత్తూరు చెన్నయ్య, పాల్గొని మరియు బి.ఆర్.ఎస్. వార్డు మెంబర్లు ప్రమీల గౌడ్. భూషమోని మహేశ్వరి, తుడుము సుల్తాన్, భయ్యా కళావతి ,మాజీ సర్పంచ్ మదిగట్ల రామస్వామి, మదిగట్ల భగవంత్,కడియాలలక్ష్మీనారాయణ, కొత్తూరు శేఖర్, తుడుం శ్రీశైలం, ముదిగొండ వినోద్, ముదిగొండ పెంటయ్య, కాటిక రాఘవేందర్, ముదిగొండ పరంజ్యోతి,కటికల రవి, మదిగట్ల మల్లేష్, భయ్యాయాదయ్య,భయ్యా తిరుపతయ్య, కావలి వెంకటేష్,శీలం దశరథం, మదిగట్ల రాము వంటి తదితరులశీదరూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అపోలో మైక్రో సిస్టమ్స్ లో మహిళా దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, మార్చి 07,తరంగాలు : భారత రక్షణ శాఖ డిఫెన్స్ రంగాలలో దూసుకుపోతున్న ప్రముఖ సంస్థ అయినటువంటి అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ హైదరాబాద్,మల్లాపూర్ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా ఉత్సవాలు జరిపారు.మల్లాపూర్ లో ఉన్న యూనిట్ 1 లో మహిళా సాధికారత కోసం మహిళల లకి సమాన అవకాశాలు అందించి ప్రోతహిస్తే వారు రాణించని రంగం అంటూ ఏది లేదని మహిళలు అంటే కేవలం వంట ఇంటికే పరిమితం కాదని మరోసారి నిరూపించారుడిఫెన్స్ ఆర్గనైజషన్ లో పురుషులతో సమానంగా పోటీ పడుతూ దేశాన్ని రక్షించే ఆర్మీ వంటి మొదలైన సంస్థల కి పరికరాలు తయారు చేసి అందించి ఇప్పటికే ఎన్నో యుద్ధ విమానాలలో విజయం సాధించాయి అని అలాంటి ఆర్గనైజేషన్ లో పని చేయడం చాలా గర్వకారణం అని తెలిపారు.ఇంకా మున్ముందు శక్తి సామర్థ్యలు అందిస్తే మరింత ధైర్య సహసం పట్టుదలతో సంస్థ అభివృద్ధి కోసం పాటుపడతామణి తెలిపారు.ఈ సందర్భంగా ఆట పాటలు స్ఫూర్తి నిచ్చే, కార్యక్రమాలు నిర్వహించారుఈ కార్యక్రమం లో హెచ్ ఆర్



ఇందుప్రియ, జ్యోత్స్నా, మరియు కవిత, పద్మశ్రీ , మరియా,సాయి పల్లవి తోటి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.